
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 19-01-2026 సంపుటి : 1 సంచిక : 127 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

### ఓట్ల కోసం చొరబాటుదార్లకు

# అనుమతులు

● అసోం భూమిని కాంగ్రెస్ అప్పగించిందంటూ ప్రధాని ఆరోపణలు ● సంక్షేమ ప్రాజెక్టులు బీజేపీ అభివృద్ధి మంత్రాన్ని బలోపేతం చేస్తున్నాయ్ ● బీజేపీ ప్రజల విశ్వాసం చూరగొని అధికారంలోకి వస్తోంది ● ఇటీవల బీహార్ ఎన్నికలలో రికార్డు ఓట్లు, సీట్లు సాధించింది ● అసోం కలియాబోర్ బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ



కాంగ్రెస్ పాలనలో అసోం భూములు చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపణలు చేశారు. ఓట్ల రాజకీయాల కోసమే అప్పట్లో అక్రమ వలసదారులను ప్రోత్సహించారని విమర్శించారు. అసోంలోని కలియాబోర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో అసోంలో చొరబాట్లు పెరిగాయని, అడవులు, వన్యప్రాణుల మార్గాలు, సంప్రదాయ సంస్థలపై అక్రమ ఆక్రమణలు జరిగాయని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అసోం సంస్కృతి, గుర్తింపును కాపాడేందుకు చర్యలు తీసుకుంటోందని ప్రధాని పేర్కొన్నారు. అక్రమంగా భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## అల్ట్రా సెక్యూరిటీ ఈవీఎం ఆవిష్కరణ

● ఒకసారి ఒక వ్యక్తి ఒకే ఓటు వేసే అవకాశం ● రిగ్గింగ్ ఆరోపణలకు చెక్ పెట్టే అద్భుతం ● ప్రిసైడింగ్ అధికారుల ఆవేదనలకు ఫలితం ● సరికొత్త ఈవీఎం సృష్టించిన కోల్‌కతా విద్యార్థినులు



### ఎన్టీఆర్‌ను మరువం

# ఆయన మార్గం విడవం

● ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వ పాలన ● ప్రాణం కంటే పార్టీనే మిన్న అనే కార్యకర్తలు టీడీపీకే సొంతం ● కార్యకర్తల వల్లే సీఎం సీటులో కూర్చున్నా ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సభలో సీఎం చంద్రబాబు



తెలుగుజాతిని ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తున నిలిపిన నందమూరి తారక రామారావును ఎన్నటికీ మరువలేమని... ఆయన చూపిన మార్గాన్ని విడవబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన వారికి సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఎన్టీఆర్ దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు. తెలుగు జాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంత ఎత్తుకు తీసుకెళ్లిన యుగపురుషుడు. మన ఆరాధ్య దైవం ఎన్టీఆర్. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి... ఒక చరిత్ర సృష్టించారు.

## నేతలారా.. ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి: మాజీ ఎంపీ విజయసాయి



అమరావతి: మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిఎక్స్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "అమ్ముడుపోయిన కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి. వెనిజువెలాలో భారీ ప్రజాదరణతో ఎన్నికైన తర్వాత.. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఇంటెలిజెన్స్ అధిపతులు చుట్టూ ఉన్నా.. మిసైళ్లు, యుద్ధ విమానాలు, భారీ సైన్యం ఎంత ఉన్నా.. ఆ దేశ అధ్యక్షుడిని, అతడి భార్యని ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ నుంచి అమెరికా ఎలాంటి ప్రతిఘటనా లేకుండా తీసుకెళ్లిందంటే కారణం ఏమిటి? వారంతా అమ్ముడు పోవటమే కదా!' అని పేర్కొన్నారు. విజయసాయి వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### ప్రాధాన్యతల వారీగా సాగునీటి

## ప్రాజెక్టుల నిర్మాణం

● ఈ ఏడాదిలోనే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పూర్తి ● త్వరలో వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా ● పీపీపీలో చేపట్టాల్సిన ప్రాజెక్టుల సమగ్ర జాబితా సిద్ధం చేయండి ● దావోస్ వెళ్లే ముందు వివిధ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష



## తెలుగువారి ఆత్మగౌరవం ఎన్‌టిఆర్

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు జిల్లాలోని నూజివీడు పట్టణంలో ఆదివారం హనుమాన్ జంక్షను రోడ్డులోగల పోతిరెడ్డిపల్లి రోడ్డు టర్నింగు వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, న్యూ ఎంప్లాయిస్ కాలనీలోని విగ్రహానికి ఆదివారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### ఎన్టీఆర్‌కు

## ఘన నివాళులు



● ఎన్టీఆర్ ఘాట్ వద్ద మంత్రి నారా లోకేశ్ నివాళులు ● ఆకట్టుకున్న ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శన

## ఏపీ ఆర్టీఐకి నలుగురు కమిషనర్లు నియామకం



ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్‌కు ప్రభుత్వం నలుగురు కమిషనర్లను నియమించింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు నియమితులయ్యారు. కమిషనర్లుగా వి.శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న, ఒంటేరు రవిబాబు, పరవాడ సింహాచలం నాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల సర్వీస్ లేదా 65 ఏళ్లు వచ్చే వరకు వీరు ఆర్టీఐ కమిషనర్లుగా పదవిలో కొనసాగుతారు.

### రక్త రాజకీయాలకు

## కూటమి ముగింపు

● అభివృద్ధి పాలనకు పల్నాడు ముద్ర ● వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారింది ● టీడీపీ హయాంలో పంట భూములకు నీళ్లు పారుతున్నాయి ● వ్యక్తుల ఘర్షణకు రాజకీయ రంగు పులిమేందుకు వైసీపీ కుట్రలు ● పల్నాడు ప్రశాంతతకు ఎవరు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదు ● పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



పల్నాడు జిల్లాను ఉద్దేశపూ ర్వకంగా రక్తపాతానికి కేంద్రంగా మార్చిన వైసీపీ కుట్రలను ప్రజలు చరిత్ర లోనే పూడ్చిపెట్టారని పల్నా డు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి అశాంతి సృష్టించడమే వైసీపీ పాలన లక్ష్యమని, ఆ విష రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పే.. వైసీపీకి మిగిలిన 11 సీట్లు అని మండిపడ్డారు.

### బలులు, రక్తాభిషేకాలు,

## రప్పా రప్పాలు వైసీపీ తత్వం

● సైకో తత్వాన్ని సహించేదిలేదు ● రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



బలులు, రక్తాభిషేకాలు, రప్పా రప్పాలు వైసీపీ తత్వమని, ఇలాంటి సైకో తత్వాన్ని సహించేదిలేదని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ఆ ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికి పూనుకున్నారు. ఎన్నికలకు ముందు సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని పెద్దగా నినాదాలివ్వడం జరిగింది. ఫలితంగా ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి 93 శాతం తీర్పునిచ్చారు. చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసి అభివృద్ధిని పీక్‌కు తీసుకెళ్తున్నారు.

### చార్ధామ్ ఆలయాల్లోకి

## మొబైల్స్ బ్యాన్



● ఈ ఏడాది నుంచి మొబైల్స్, కెమెరాలు పూర్తిగా నిషేధం ● ఉత్తరాఖండ్ సర్కార్ కీలక నిర్ణయం!

2026లో జరిగే చార్‌ధామ్ యాత్రను దృష్టిలో పెట్టుకొని ఉత్తరాఖండ్ సర్కార్ ఇప్పటి నుంచే ఏర్పాట్లను వేగవంతం చేసింది. అందులో భాగంగా చార్ధామ్ ఆలయాల్లోకి మొబైల్ ఫోన్స్, కెమెరాలు తీసుకెళ్లడంపై పూర్తిగా నిషేధం విధించనున్నారు.

# ఎన్టీఆర్ అంటే మూడక్షరాల పేరు కాదు

# తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక














- విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలతో పేదల గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్
- పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా ఎన్టీఆర్ ఘనతే
- సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ నామస్మరణ మారు మ్రోగుతూనే ఉంటుంది
- ఒంగోలు మహానాడు రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పింది
- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలి
- రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం ఉండాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**ప్రకాశం/ ఒంగోలు/తూర్పు నాయుడుపాలెం, జనవరి 18 :** ఎన్టీఆర్ అనేది మూడక్షరాల పేరు కాదు అది తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తూర్పునాయుడుపాలెంలో మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలసి మంత్రి స్వామి ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒంగోలులో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి డివిఎస్ బీవీ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఎన్టీఆర్ అనేది మూడక్షరాల పేరు కాదు అది తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక.తెలుగు జాతి శక్తిని దశ దిశలా చాటి చెప్పిన మహనీయులు ఎన్టీఆర్. విప్లవాత్మకమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి పేదల గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ .పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. ఎన్టీఆర్ సినీ రంగంలో ఉన్నా, రాజకీయ రంగంలో ఉన్న ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారు.తెలుగుజాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ కీర్తి అజరామరంగా వెలుగుతూనే ఉంటుంది. ఒంగోలు మహానాడు రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పింది. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలకనుగుణంగా పాలన సాగిస్తూ.. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం ఉండాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం, పార్టీ నేతలు
- వేలాదిగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు, అభిమానులు
- 300 మందికి పైగా రక్తదానం
- స్వయంగా రక్తదానం చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు
- వెంగమాంబ కళ్యాణ మండపంలో భారీ అన్నదానం







**కందుకూరు : ప్రజలకు చేరువ**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతిని కందుకూరు పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నేతలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా వెంగమాంబ కళ్యాణ మండపం చేరుకొని,ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు మాజీ ఎమ్మెల్యే శివరాం కలిసి ప్రారంభించారు. అనంతరం వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. పట్టణంతోపాటు అన్ని మండలాల నుంచి వేల సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తరలివచ్చి అన్నని స్మరించుకుంటూ జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సహా నేత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఏడాదిలో మరణించిన పార్టీ నేతలు కార్యకర్తలకు సంతాపం తెలిపారు. తరువాత సర్వమత ప్రార్థనలు జరిగాయి. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల గౌరవాన్ని నిలబెట్టి, వారి గుండెల్లో శాశ్వత ముద్ర వేసుకున్న ఒకే ఒక నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలన్నీ పేదలు, బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. మండల కార్యాలయాలు, బస్ స్టేషన్ల నిర్మాణం, మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం లాంటి కార్యక్రమాలకు బీజం వేసింది ఎన్టీఆర్ అన్నారు. వృద్ధుల కోసం 30 రూపాయలతో పెన్షన్ పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే, చంద్రబాబు నాయుడు నేడు దాన్ని 4 వేలకు తీసుకువెళ్లారని ఎమ్మెల్యే చెప్పారు. ఎన్టీఆర్ ఆశలు, ఆశయాలను చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బలంగా ఉండేలా కృషి చేస్తున్నానని, గత ఎన్నికల్లో తన వెంట నడిచిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కళ్ళముందు కనిపిస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగబోతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ ఎన్టీఆర్ మహోన్నత వ్యక్తి అని, తెలుగు ప్రజలు ఆయన ఎప్పటికీ మరిచిపోరని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పింఛన్లను తొలగించారని, వారందరికీ న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావును కోరారు. 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మళ్లీ నాగేశ్వరరావు గెలవడం ఖాయమన్నారు.300 మందికి పైగా రక్తదానం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వెంగమాంబ కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, 300 మందికి పైగా రక్తదానం చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ప్రధానంగా యువత, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తం ఇచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు పలకరించి అభినందించారు. రక్త దాతలకు సర్టిఫికెట్లు అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆవిష్కరించారు. శిబిరంలో సేవలందించిన తెలుగు నాడు పారామెడికల్ సిబ్బంది, తెలుగు యువతను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. భారీ అన్నదానం.....ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాచగర్ల సుబ్బారావు పూరిమెట్ల గురునాథం, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, నెల్లూరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్లమెంట్ కమిటీ సభ్యులు చదలవాడ కొండయ్య, మద్దసాని మహేంద్ర షేక్ రూబీ, దార్ల యలమందమ్మ, రాష్ట్ర నాయకులు షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గొట్టిపాటి హరికృష్ణ, కూనం నరేంద్ర నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, పొడపాటి మహేష్, మోదడుగు వెంకటేశ్వర్లు రెబ్బవరపు మాల్యాద్రి పూరిమెట్ల మాల్యాద్రి, షేక్ మున్నా, తెలుగు నాడు పారా మెడికల్ సిబ్బంది పొన్నగంటి వెంకటరావు లక్ష్మీ రాజ్యం, దూదిపల్లి అఖిల మరియు నియోజకవర్గంలోని పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# తెలుగు ప్రజల గుండెల్లో ఆరని జ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు.







**– నందమూరి తారక రామారావు, విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన కందుల నారాయణ రెడ్డి.**

**మార్కాపురం జిల్లా : ప్రజలకి చేరువ**

నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక. నటుడిగా వెండితెరపై, రాజకీయ నాయకుడిగా ప్రజాజీవితంలో, ప్రతి దశలోనూ తనదైన ముద్ర వేసిన అసాధారణ వ్యక్తిత్వం ఆయనది. కాలం మారినా, తరాలు మారినా, తెలుగువారి మనసుల్లో ఆయనకు ఉన్న స్థానం చెరగని చరిత్ర. నందమూరి తారక రామారావు 1923 మే 28న సాయంత్రం 4 గంటల 32 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లా, పామర్రు మండలం, నిమ్మకూరు గ్రామంలో లక్ష్మయ్య చౌదరి, వెంకటరావమ్మ దంపతులకు జన్మించాడు. తల్లి మొదట కృష్ణ అని పేరు పెట్టాలని భావించినప్పటికీ, మేనమామ సూచనతో తారక రాముడనే పేరు పెట్టారు. అదే పేరు కాలక్రమేణా తారక రామారావుగా మారింది. విజయవాడ మునిసిపల్ హైస్కూలులో పాఠశాల విద్య పూర్తి చేసి, విజయవాడ ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో చేరాడు. అక్కడ చదువుకుంటూనే నాటకాలపై ఆసక్తి పెరిగింది. ఒక నాటకంలో ఆడవేషం వేయమంటే మీసాలు తీయనని నిరాకరించడంతో మీసాల నాగమ్మ అనే పేరు కూడా వచ్చింది. కళాశాల రోజుల నుంచే రంగస్థల నటన, చిత్రలేఖనం వంటి కళల్లో తన ప్రతిభను చాటాడు. సుభాష్ చంద్రబోసు విజయవాడకు వచ్చినప్పుడు ఆయన చిత్రాన్ని గీయించి కానుకగా ఇచ్చిన సంఘటన అప్పట్లో విశేషంగా నిలిచింది. 1942లో మేనమామ కుమార్తె బసవతారకంతో వివాహం జరిగింది. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన కాలంలో పాల వ్యాపారం, కిరాణా కొట్టు, ముద్రణాలయం వంటి అనేక పనులు చేసి కుటుంబాన్ని పోషించాడు. అప్పు చేయకుండా కష్టపడి జీవించడమే ఆయన జీవిత సూత్రం. 1947లో పట్టభద్రుడయ్యాడు. తరువాత మద్రాసు సర్వీసు కమిషన్ పరీక్ష రాసి ఎంపికై మంగళగిరిలో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొందాడు. అయితే సినిమాలపై ఉన్న ఆకర్షణతో ఆ ఉద్యోగాన్ని వదిలేశాడు. పల్లెటూరి పిల్ల, మనదేశం సినిమాలతో సినీ ప్రయాణం ప్రారంభమైంది. పాతాళభైరవి, మల్లీశ్వరి, మాయాబజార్, భూకైలాస్, శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం, లవకుశ వంటి చిత్రాలు ఆయనను విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా నిలిపాయి. దేవుడు, రాజు, రాక్షసుడు, సామాన్యుడు ఏ పాత్ర అయినా సహజంగా పోషించి కోట్లాది మంది హృదయాల్లో స్థానం సంపాదించాడు. 1950ల నుంచి 1970ల వరకు తెలుగు చిత్రసీమను ఏలిన నటుడిగా నిలిచాడు. సంవత్సరానికి పది సినిమాల చొప్పున నటిస్తూ అపూర్వ ప్రజాదరణ పొందాడు. సీతారామ కళ్యాణం, దాన వీర శూర కర్ణ, శ్రీరామ పట్టాభిషేకం వంటి చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. నర్తనశాల చిత్రం కోసం కూచిపూడి నృత్యాన్ని నేర్చుకోవడం ఆయన క్రమశిక్షణకు నిదర్శనం. తరువాత రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి తెలుగుదేశం పార్టీని స్థాపించాడు. తెలుగువారి ఆత్మగౌరవమే తన రాజకీయ అస్త్రంగా తీసుకొని చైతన్యరథంపై గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజలను చైతన్యపరిచాడు. 1983 శాసనసభ ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించాడు. పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నాడు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచాడు. రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఎదురైనా, ప్రజలతో నేరుగా మాట్లాడే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. 1996 జనవరి 18న ఆయన మరణం తెలుగువారికి తీరని లోటుగా మిగిలింది. నాటికీ నేటికీ ఒకే ఒక్కడు నందమూరి తారక రామారావు. తెలుగువారి గుండెల్లో ఆరని జ్యోతి ఆయన. మరచిపోని మధురస్మృతులే ఆయనకు మనం అందించే నిజమైన నీరాజనం. నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని మార్కాపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని దోర్నాల బస్టాండ్ వద్ద ఉన్న అన్నగారి విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటిస్తూ అన్నగారి సేవలను స్మరించుకున్నారు. ఉదయం నుంచే విగ్రహం వద్ద సందడి నెలకొంది. అన్నా చిత్రపటాలు, నినాదాలతో పట్టణం అంతటా ప్రత్యేక వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా జరిగిన సభలో శాసనసభ్యుడు మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవాన్ని రాజకీయాల ద్వారా ప్రపంచానికి చాటిన నాయకుడు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాను అన్నా ఆశయాలకు కట్టుబడి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. వర్ధంతి సందర్భంగా పట్టణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవాభావంతో పాల్గొన్నారు. అలాగే పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. అన్నగారి జీవిత తత్వానికి ఈ సేవా కార్యక్రమాలు ప్రతీకగా నిలిచాయి. మొత్తంగా మార్కాపురం పట్టణంలో అన్నా 30వ వర్ధంతి కార్యక్రమాలు శాంతియుతంగా, క్రమబద్ధంగా జరిగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలుగువారి మహానాయకుడిని స్మరించుకోవడం విశేషంగా నిలిచింది.

# మౌని అమావాస్య పర్వదినానికి ముద్ద సానమ్మ ఆలయానికి భక్తుల భారీ తాకిడి.

**మార్కాపురం జిల్లా : ప్రజలకి చేరువ**



మార్కాపురం అత్యంత సమీపంలోని శ్రీ ముద్ద సానమ్మ దేవస్థానంలో, మౌని అమావాస్య పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. మార్కాపురం పట్టణంతో పాటు, మండలాలు, గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. మౌని అమావాస్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండటంతో భక్తులు,ఈ పుణ్యదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. పర్వదినాన్ని పురస్కరించుకుని అర్చకులు అమ్మవారిని విశేషంగా అలంకరించారు. పుష్పాలు, దీపాలతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఉదయం ప్రత్యేక పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం నిరంతరంగా అర్చనలు, హారతులు కొనసాగాయి. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి భావంతో నిండిపోయింది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఓర్పుతో క్యూలైన్లలో నిలబడి తమ వంతు కోసం ఎదురుచూశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాల సంక్షేమం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, పిల్లలతో కూడిన కుటుంబాలు అధిక సంఖ్యలో దర్శనానికి రావడం కనిపించింది. మౌని అమావాస్య రోజున అమ్మవారి దర్శనం చేసుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయనే విశ్వాసంతో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆలయ నిర్వాహకులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు క్రమబద్ధంగా ఏర్పాటు చేసి దర్శనాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సదుపాయాలు కల్పించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నీడ కోసం తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల రాకతో వ్యాపార కార్యకలాపాలు కూడా జోరందుకున్నాయి. పూజాసామగ్రి, పూలు, ప్రసాదాలు విక్రయించే దుకాణాలు సందడిగా మారాయి. గ్రామస్తులు, నిర్వాహకులు కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మౌని అమావాస్య పర్వదినం సందర్భంగా ముద్ద సానమ్మ ఆలయంలో జరిగిన ఈ భక్తి సందడి భక్తుల విశ్వాసాన్ని ప్రతిబింబించింది. అమ్మవారి కృపతో అందరికీ మేలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు. ఆలయంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం సందర్శకులను ఆకట్టుకుని, ఈ పర్వదినానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చింది.

## సిపిఐ శత జయంతి ముగింపు ఉత్సవాల్లో కందుకూరు సిపిఐ నాయకులు

**కందుకూరు : ప్రజలకు చేరువ**




స్వాతంత్రానికి ముందు 1925 వ సంవత్సరంలో భారత సమాజంలో అణగారిన వర్గాలకు అరుణతారగా అభయమిస్తూ నేనున్నానని కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ, రైతు కూలీ, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడుతూ అలుపెరగని ఉద్యమం నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు కందుకూరు సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఖిల్లాగా పేరు గడించిన ఖమ్మం జిల్లాలో నిర్వహించిన శతాబ్ది ముగింపు ఉత్సవాలకు భారీ స్థాయిలో సిపిఐ శ్రేణులు, కార్యకర్తలను చూస్తుంటే అంత ఎరుపుమయం అయినట్లు కనువిందుగా ఉందని ఈ శతాబ్ది ఉత్సవాలలో ముగింపు కార్యక్రమంలో కందుకూరు తరుపున మేము పాల్గొనడం మరింత సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ ఉత్సవాలకు దాదాపు 25 దేశాల నుండి సిపిఐ ప్రతినిధులు తోపాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని వారి సందేశాలను ఇవ్వడం చూస్తే రానున్న రోజుల్లో సిపిఐ అధికారంలోకి రాజన్న ప్రతి ఒక్కరికి నోటిమీద వేరే వేసుకునేలా ఉందని ఆయన అన్నారు. ఈ ముగింపు ఉత్సవాలలో సిపిఐ ప్రతినిధులు ప్రసంగంలో ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్తకు మరో ధైర్యాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. మధ్య మధ్యలో ప్రజానాట్యమండలి గీతాలు, సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్ గీతాలాపనలు అందరినీ అలరించాయి. కందుకూరు నుండి బహిరంగ సభకు పాల్గొన్న వారిలో నాయకులు ఆనందమోహన్, దుర్గాప్రసాద్, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, పొట్లూరి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**– ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల అపూర్వ కలయిక**
**– ఆనందోత్స హేలతో సంబరాలు జరుపుకున్న ఆనాటి విద్యార్థులు**
**– తమ సహ విద్యార్థికి వైద్య సహాయం లక్ష రూపాయలు దాతృత్వం**

**కనిగిరి : ప్రజలకి చేరువ**

కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980/81లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు ఆదివారం శ్రీ వెంకటేశ్వర దేవస్థానం కళ్యాణ మండపంలో కలుసుకొని సంబరాలు జరుపుకున్నారు. నాలుగు దశాబ్దాల అనంతరం వారి ఎదుగుదలను కుటుంబాల పరిస్థితిని తోటి విద్యార్థులతో చర్చించుకున్నారు. ఆత్మీయ పలకరింపులతో ఎంతోమంది భావోద్వేగానికి లోనయ్యారు పాఠశాలలో ఉపాధ్యాయులతో సంభాషించుకున్న ముచ్చట్లు, చేసిన అల్లర్లు, తీపి గుర్తులుజ్ఞప్తికి తెచ్చుకున్నారు. వీరిలో ఉన్నత ఉన్నత విద్యాభ్యాసం చేసి వివిధ హోదాలలో పనిచేసిన వారిని అక్కున చేర్చుకుని పొగిడారు. ఇటీవల పదవీ విరమణ చేసిన రాజమండ్రి జైల్ సూపర్నెంట్ రాజారావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అందరికీ సంతోషాన్ని ఇచ్చింది వివిధ శాఖలలో పనిచేసిన వారిని, చాలా దూరం నుంచి వచ్చిన స్నేహితులతో ఆటపాటలతో డ్యాన్సులతో ఒక పండుగ వాతావరణం లా జరుపుకున్నారు. ఆనాటి చిన్నపిల్లల్లాగా ఆటపాటలతో డాన్సులతో కేరింతలు కొడుతూ ఊగిపోయారు.. తమ అభివృద్ధికి కారణమైన ఉపాధ్యాయులను, గతించి తమకు దూరమై న వారిని స్మరించుకొని కొంతసేపు మౌనం పాటించారు. ఇంతటి నిర్వహణ కొరకు ప్రయత్నించిన అనంతపద్మనాభం, వెంకటస్వామి, జిల్లా సుబ్బారావు, కనమర్ల పూడి సుబ్రమణ్యం, గుంటూరీ ప్రసాద్ రావులకు మిత్ర బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మంచి కంటి అనంతపద్మ నాభం మాట్లాడుతూ తను తోడు స్నేహితుడు వైద్య ఖర్చులకోసం అప్పటికప్పుడు అందరూ స్పందించి అతనికి ఒక లక్ష రూపాయలు ఇచ్చారు. ఇటువంటి కార్యక్రమాల గురించి మా మిత్ర బృందం సహాయ సహకారాలతో కొంత ఫండ్ ఏర్పాటు చేసి పేదలకు ఇచ్చే విధంగా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు రాజారావు, సుబ్బరాయుడు, మో పాటి రవి, శర్మ, గాంధీ, ఎల్వీఆర్, సాన రమణారెడ్డి, అమీర్,ఖాజా, వెంకటయ్య ,మురళి ప్రకాష్ చలువాది వెంకటేశ్వర్లు కేశవ,రాఘవ, ఎస్ ఆర్ మోహన్, చంద్రశేఖర్, మురళి, గుర్రం శీను, యోగేశ్వర్ రెడ్డి, గాంధీ, రమణయ్య, , శివప్రసాద్, రాజశేఖర్ గోనుగుంట శ్రీను, అద్దంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు



**ఉలవపాడు : ప్రజలకి చేరువ**

ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వర్ధంతి వేడుకలు సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఉలవపాడు మరియు చాగొల్లు, వీరేపల్లి, కృష్ణాపురం, పలు గ్రామాలలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నేలటూరి ఆదామ్ కన్నా ప్రసాద్ సుంకర సంచిరామిరెడ్డి మంచిరాజు రాంబాబు మెట్ట శ్రీనివాస్ రెడ్డి చిట్టా ప్రభాకర్ రెడ్డిరాగలగడ్డ బ్రహ్మయ్య మల్లవరపు వెంకట్రావు కోమట్ల వెంకట్రావు గుమ్మడి శీను సంకేపాల్ చందర్రావు పెల్లేటి హరిబాబుపోర్ట్ వెంకటరావు మన్మోహన్ కిట్టు కొల్లి లోకేష్ కరేటి గోపాల్ పున్నెపల్లి శీను ఏలియా చిన్న బ్రహ్మయ్య దేవిడ్ హరిమక్కే శోభన్ మక్కే మురళి వాయిల మస్తాన్ పోలిశెట్టి చిరు తోటి సుబ్బారావులక్ష్మయ్యసంకె కోటేశ్వరమ్మ కోమట్ల ఎంకమ్మ జాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత కే అగ్రహారం

పొన్నలూరు : ప్రజలకి చేరువ




మండలంలోని కే అగ్రహారం గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని చౌతన్ లీడర్స్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ పే వాలెట్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన సి టి పి ఎల్ జి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కె అగ్రహారం ఇమ్ము లేవన్ జట్టు నిలిచింది. విజేతగా నిలిచిన జట్టుకు రూ50116, రన్నర్స్ కు రూ 25116 నగదు తో పాటు ట్రోఫీ నీ చౌతన్ ట్రేడర్స్ కంపెనీ చైర్మన్ మామిడి ప్రదీప్ చేతుల మీదగా అందజేశారు. అనంతరం 40 వేల రూపాయలు విలువ గల క్రికెట్ కిట్టులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిల్లి తిరుపతిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ ఎస్.కె చిన్న మస్తాన్, పిల్లి చక్రవర్తి రెడ్డి, వి ప్రసాద్ క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కనిగిరి : ప్రజలకు చేరువ



పట్టణంలోని సుమారు 10 గంటల సమయంలో టకారి పాలెం వద్ద పొదిలి వైపు నుండి కనిగిరి వైపుకు వస్తున్న ఎలక్ట్రిక్ ఆటో నడుపుతున్న డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా తన ఆటోను నడిపి రోడ్డు దాటుతున్న కుక్కను తప్పించబోయి, తన ఆటోతో పాటుగా రహదారిపై బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న కనిగిరి పట్టణం పాతూరుకు చెందిన మిశనం కోటేసు తండ్రి పేరు గురవయ్య, ఎస్సీ మాదిగ కులం, వయసు 41 సంవత్సరాలు అను వ్యక్తి కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. అదే ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు వ్యక్తులకి తీవ్ర గాయాలు కలిగి చికిత్స తీసుకుంటున్నట్లు పోలీసులు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లాడ్జిలలో పోలీసుల తనిఖిలు...

- అసాంఘిక కార్యకలపాల పై దృష్టి...
- పోలీసుల అదుపులో పలువురు విటులు...





పొదిలి :ప్రజలలకి చేరువ

పట్టణంలోని పలు లాడ్జిలను ఆకస్మికంగా తనిఖి చేశారు.అసాంఘిక కార్యాకలపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు ఆకస్మికంగా తనిఖిలు చేశారు.కొన్ని లాడ్జిలలో అనుమాన్సపదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.లాడ్జిలలో అసాంఘిక కార్యాకలపాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ తనిఖిలలో కొనకనమిట్ల ఎస్సై శ్రీకాంత్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలన చిత్ర మరియూ పౌరానిక నాటక రంగానికి వన్నె తెచ్చిన దివంగిత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు.

- శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర

కనిగిరి : ప్రజలకుచేరువ



చలన చిత్ర పరిశ్రమ మరియూ పౌ రానిక నాటక రంగానికి వన్నె తెచ్చిన వ్యక్తి దివంగిత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం అమరావతి గ్రౌండ్ లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈజయంతి వేడుకల్లో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ రాముడు కృష్ణుడు అవతారంల ద్వారా చలన చిత్ర పరిశ్రమకు ఊత్రుత లూగించిన కళా పోషకుడు ఎవరంటే నందమూరి తారక రామారావు అని ఘనంగా చెప్పవచ్చునన్నారు. అదేవిధంగా పౌరా నీకం తోపాటు సాంఘిక చిత్ర ప్రదర్శనలో చేసిన అభినయం తన నటన ప్రదర్శనతో ప్రేక్షకులకు గుండెల్లో శాస్వితంగా అమరులు అయిన నందమూరి తారక రామారావు ఉమ్మడి రాష్ట్రంలో మొదటి సారిగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తదుపరి చలన చిత్ర పరిశ్రమనుండి మొదటగా రాజకీయ ప్రవేశంచేసి ముఖ్యమంత్రి పదవీ భాద్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తి ఎవరంటే నందమూరి తారకరామారావు అని నిశ్శం కోచంగా తెలియజేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహం నకు శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ రాచమళ్ళ శ్రీనివాసరెడ్డి శ్యాం బాలబాబు సూరఫరాజు తులసి కర నం అరుణకుమారి నారాయణమ్మ దొరసాని పార్వతి వారలు నివాళులు అర్పించారు.

## మాఘ అమావాస్య సందర్భంగాభక్తులతో కిట కిటలాడిన ఏడుపాయల

- ప్రత్యేక ఆలంకరణతో దుర్గమ్మ దర్శనం

ప్రజలకు చేరువ



మాఘ అమావాస్య సందర్భంగా మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. భక్తులు మంజీర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో దర్శనానికి గంటకు పైగా సమయం పట్టింది. ఆలయ ఈవో చంద్రశేఖర్ నేతృత్వంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వనదుర్గ నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## కాంగ్రెస్లో చేరడం వల్ల వెంట్రుక మందం కూడా లాభం: లేదు.పటాన్ చెరు MLA

ప్రజలకు చేరువ



పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్ కండువా కప్పుకొని తప్పటడుగు వేశానని.. కన్నతల్లి లాంటిను మరవనని పటాన్చెరు మీూా గూడెం మహిపాల్రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పటాన్చెరులోని ఓ కన్వెన్షన్లో నియోజకవర్గ స్థాయి నాయకులతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్లో చేరడం వల్ల తనకు, నియోజకవర్గ ప్రజలకు వెంట్రుక మందం కూడా లాభం జరగలేదని వ్యాఖ్యానించారు.

## నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామం సంగమేశ్వర స్వామి దేవస్థానం లో వేలం పాటలు

ప్రజలకు చేరువ



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు గ్రామంలో సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పండుగ సందర్భంగా జరగబోయే తిరుణాల ఉత్సవాలకు సంబంధించి లడ్డు కొబ్బరి చిప్పల వేలంపాట నిర్వహించారు

ఈ లడ్డు వేలం పాట లక్ష్మీ నారాయణ అనే భక్తుడు వేలంపాట నందు పాల్గొని లక్ష రూపాయల కి లడ్డూ పాట పాడుకోవడం జరిగింది ఈ సందర్భంగా దేవాలయం ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ లడ్డు విషయం లో అద్భుతంగా ఉండాలని పాట పాడుకున్న వారు భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా లడ్డు ప్రసాదాలు మంచిగా ఉండాలని లడ్డు 20/రూ. రూపాయలకు మించి అమ్మ రాదని 80 గ్రాములు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాటదారులు ఛైర్మన్ గుడి ఈఓ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

## మల్యాలలో ఘనంగా 'బూత్ నిర్మాణ్ అభియాన్ణ కార్యశాల.. కొత్త సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం.

ప్రజలకు చేరువ



మల్యాల మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో 'బూత్ నిర్మాణ్ అభియాన్ణ మండల స్థాయి కార్యశాల సమావేశం ఆదివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులను పార్టీ పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ జిల్లా బూత్ నిర్మాణ్ అభియాన్ కన్వీనర్ సాయిని మల్లేశం మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీకి బూత్ స్థాయి కమిటీలే వెన్నెముక అని పేర్కొన్నారు. కార్యకర్తల అంకితభావమే పార్టీ విజయాలకు మూలాధారమని, ప్రతి నాయకుడు తమ బూత్ను ఒక కోటలా పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, సర్పంచులు బోట్ల జయప్రసాద్, సంకుర్తి తిరుపతి, గడ్డం చిన్న మల్లేశం, వకలభరణం మౌర్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉప సర్పంచులు శంకర్, ఎర్రయ్య, కందుల వినోద్ గౌడ్, కార్యక్రమ కన్వీనర్ పొన్నం సాయికుమార్ గౌడ్, కోన శ్రీనివాస్, కొల్లూరు గంగాధర్, రాచర్ల రమేష్, సంఘని రవి, కొణిదల రాజయ్య, గుర్రం శ్రీధర్ గౌడ్ మరియు పెద్ద సంఖ్యలో శక్తి కేంద్రాల ఇన్చార్జీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రులకు స్వాగతం పలికిన ఇనుగాల

ప్రజలకు చేరువ



మేడారం కాబినెట్ సమావేశం నేపథ్యంలో హనుమకొండకు విచ్చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం మేడారం జాతర సందర్భంగా ఆదివారం మేడారంలో నిర్వహించనున్న కాబినెట్ సమావేశం,ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నిమిత్తం హనుమకొండకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ కూడా ఛైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అడ్వకేట్ తాండ్ర సురేందర్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ. వసంత సురేష్

ప్రజలకు చేరువ



జగిత్యాల పట్టణానికి చెందిన అడ్వకేట్ తాండ్ర సురేందర్ ఆయన కుటుంబ సభ్యులు యాక్సిడెంట్లో గాయపడగా విషయం తెలుసుకున్న మాజీ జగిత్యాల జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఈ పరామర్శలో మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో పాటు లైశెట్టి వెంకన్న తదితరులు ఉన్నారు

## పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కు ఘన సన్మానం



ప్రజలకు చేరువ

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ ను శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు

## ఎలక్షన్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న టేక్మాల్ సర్పంచ్

ప్రజలకు చేరువ



ఈరోజు ఆదివారం అయిన సరే సర్పంచ్ గారి ఆదేశాల మేరకు టెక్మల్ గ్రామ పంచాయతీ లో గల బాదారి రమేష్ ఇంటి పైనుండి వైర్లు పోయాయని ఇందిరమ్మ ఇల్లు కొత్త నిర్మాణం కొనసాగుతుంది అక్కడ ఇంటి నిర్మాణం కు అడ్డంగా ఉందని ఎన్నో రోజులు గ ఇబ్బంది పడటం తో చాలా సార్లు చాలా మందికి మోరపెట్టుకున్నారు కానీ ఎవరు పట్టించుకోలేరు మొన్న వచ్చిన గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఇంటి ఇంటి ప్రచారం లో ఈ విషయం ప్రస్తుత సర్పంచ్ సుధాకర్ కు తెలియజేయడం జరిగింది వారు అప్పుడు ఇచ్చిన హామీ మేరకు స్తంభం వేయిస్తా వైర్లు తీపిస్తా అని మాట ఇవ్వడం జరిగింది మాట ప్రకారం ఈరోజు ఆదివారం అయినా సరే వైర్ల ని తొలిగించి కొత్త స్తంభం వేయడం జరిగింది సిబ్బందికి చెప్పి ఈరోజు హెల్పర్ షోకత్, కిషన్ సిబ్బందితో పని కంప్లిట్ చేయడం జరిగింది దెగ్గర ఉండి చేయించిన సర్పంచ్ సుధాకర్ కు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, సాయిశేషు గౌడ్, జంగం విశ్వనాతం, మరియు గ్రామ ప్రజలు సర్పంచ్ ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు

# ఆరో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా యువ నాయకురాలు.

- మీ ఇంటి ఆడ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.
- జెల్ల అశ్విని.



అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆరో వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి , యువ నాయకురాలు జెల్ల అశ్విని బరిలో ఉంటున్నానని ఆమె తెలియజేశారు. మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అని యువ నాయకురాలు అన్నారు. మోసపూరితమైన పార్టీలకు నమ్మకుండా అవకాశం ఇవ్వండి, మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆదరించండి జెల్ల అశ్విని అన్నారు.

# తమ్ముడిని కత్తితో పొడిచి చంపిన అన్న.

ప్రజలకు చేరువ



: వికారాబాద్ జిల్లా తాండూరు మాణిక్ నగర్లో ఇంటి గొడవ కారణంగా ఘోర హత్య జరిగింది. అన్న మోసిన్ తన తమ్ముడు రెహమాన్ను కత్తితో పొడవగా.. తీవ్ర రక్తస్రావంతో రెహమాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ హత్యతో కుటుంబంలో విషాదం నెలకొంది.